


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 130, పేజీలు - 08

మంగళవారం, సెప్టెంబర్ 10, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## నాలుగు వారాల డెడ్ లైన్

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై తీర్పు
- అసెంబ్లీ స్పీకర్ కార్యదర్శికి హైకోర్టు కీలక ఆదేశాలు
- నాలుగు వారాల డెడ్‌లైన్ విధింపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు అసెంబ్లీ సెక్రటరీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. అనర్హత పిటిషన్లు అసెంబ్లీ స్పీకర్ ముందుంచాలని చెప్పింది. ఈ మేరకు అసెంబ్లీ సెక్రటరీకి నాలుగు వారాల గడువు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సరైన చర్యలు తీసుకోకపోతే సుమోటోగా తీసుకుంటామని ధర్మాసనం వెల్లడించింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీ ఫామ్ మీద ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై వాదనలను ముగించిన హైకోర్టు సోమవారం తీర్పును వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే

7లో..

## "హైడ్రా"తో లబోదిబో

### - ఖజానాకు నష్టం ఎంత.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైడ్రా, ఇప్పుడు తెలంగాణలో ఈ పేరు సంచలనంగా మారింది. హైదరాబాద్ రియల్టర్లను వణికిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చేస్తోంది. ఇదే సమయంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పైన పెను ప్రభావం చూపుతోంది. స్థలాలు - ఇళ్ల కొనుగోళ్లు, అమ్మకాలు తగ్గిపోయాయి. ఫలితంగా రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. దీంతో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది.

### హైడ్రా ప్రభావం

ఆర్థికంగా తెలంగాణ ప్రభుత్వం ముందు పలు సవాళ్లు ఉన్నాయి. ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటోంది. ఇదే సమయంలో రాష్ట్ర ఖజానాకు నిధులు తెచ్చిపెట్టే హైదరాబాద్ రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. ప్రభుత్వం హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణల నిర్మూలనకు తీసుకొచ్చిన హైడ్రా భారీ ప్రభావం చూపుతోంది. హైడ్రా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బిజినెస్ ను షేక్ చేస్తోంది. రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గిపోయి ఆదాయం పడిపోయింది. జూలైతో పోల్చితే ఆగస్టులో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఆదాయం రూ.412 కోట్లు తగ్గింది.

### పడిపోయిన కొనుగోళ్లు

హైదరాబాద్ లో భూములు, ఇండ్ల కొనుగోళ్లు దారుణంగా పడిపోయాయి. హైదరాబాద్‌తో పాటు శివారు జిల్లాల్లో కలిపి ఏకంగా 330 కోట్ల రాబడి తగ్గింది. అంటే రాష్ట్రవ్యాప్త నష్టంలో 80 శాతం ఇక్కడే నమోదైంది. హైడ్రా దూకుడుతో రియల్ వ్యాపారులు టెన్షన్ పడుతున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం జూలై నెలలో రాష్ట్రవ్యాప్తంగా 1,33,408 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యా యి. దీంతో ఖజానాకు రూ.1318.81 కోట్ల ఆదాయం వచ్చింది. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా నుంచి రూ.509 కోట్ల రాబడి నమోదైంది.

### తగ్గిన రిజిస్ట్రేషన్ల ఆదాయం

ఇక, ఆగస్టు నెలలో రిజిస్ట్రేషన్ల సంఖ్య, రాబడి గణనీయంగా పడిపోయింది. గత నెలలో కేవలం 89,585 డాక్యుమెంట్లు రిజిస్టర్ కాగా, రూ.906.57 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. 43,823 రిజిస్ట్రేషన్లు తగ్గాయి. జూలైతో పోల్చితే 32 శాతం పడిపోయాయి. ఆదాయం రూ.412.24 కోట్లు అంటే జూలైతో పోల్చితే 31 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ప్రధాన ఆదాయ వనరు గ్రేటర్ జిల్లాలే. ఈ జిల్లాల నుంచే

7లో..

## విధుల్లో చేరాల్సిందే

### - వైద్యులకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కోల్‌కతా ట్రెయినీ వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళనలు చేస్తోన్న వైద్యులు మంగళవారం సాయంత్రం 5 గంటల్లోకి విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. వైద్యులు విధుల్లో చేరేందుకు బెంగాల్ ప్రభుత్వం విధించిన గడువు సోమవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గడువును పొడిగించింది. మంగళవారం సాయంత్రంలోగా విధులకు హాజరుకావాలని. లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని సోమవారం స్పష్టం చేసింది. దేశాన్ని కుదిపేస్తోన్న వైద్యురాలి అత్యాచారం, హత్య కేసు విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో వైద్యుల భద్రత కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపింది. వీటిని జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని వివరించింది. మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు వైద్యులు విధులకు హాజరుకావాలన్న ధర్మాసనం నిరంతరం విధులకు దూరంగా ఉంటే భవిష్యత్తులో చర్యలు తప్పవని విశ్వాసాన్ని కలిగించేందుకు ఈ

7లో..

## జగన్ వచ్చి బురదలో తిరిగితే పాపాలు కొంతైనా పోయేవి

- ప్రజల కష్టాలను, ఇబ్బందులను తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్న చంద్రబాబు
- తనతో పాటు మంత్రులు, అధికారులు బురదలో తిరుగుతున్నారని వ్యాఖ్య
- బుడమేరు ప్రాంతాన్ని కబ్జా చేశారన్న చంద్రబాబు



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విజయవాడ వచ్చి బురదలో తిరిగి ఉంటే చేసిన పాపాలు కొంతైనా పోయేవని, కానీ బెంగళూరులో కూర్చొని తమపై బురద జల్లుతున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వరదల నేపథ్యంలో ప్రజల

7లో..

## దేశంలో అలర్ట్

### - తొలి మంకీపాక్స్ కేసు నమోదు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలోనే తొలి మంకీ పాక్స్ పాజిటివ్ కేసు నమోదైంది. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. కొద్ది రోజుల క్రితం విదేశాల నుంచి వచ్చిన ఓ వ్యక్తికి మంకీపాక్స్ లక్షణాలు కనిపించడంతో ఆయన్ను ఐసోలేషన్ లో ఉంచామని ప్రకటనలో పేర్కొంది. అతనికి పరీక్షలు నిర్వహించగా మంకీ

7లో..

## హైదరాబాద్‌లో ఐఐహెచ్‌టీ ప్రారంభం

### - విద్యార్థులకు స్టైఫండ్ ఆఫర్






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నగరంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ విద్యార్థులు హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో చేరాలంటే ఇప్పటివరకూ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఐఐహెచ్‌టీ ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా చర్యలు తీసుకోలేదన్నారు. మన రాష్ట్రానికి సైతం ప్రత్యేకంగా ఇనిస్టిట్యూట్ (ఐఐహెచ్‌టీ) ఉండి తీరాలని ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఐఐహెచ్‌టీ గురించి తమ దృష్టికి వచ్చిన వెంటనే తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

### - ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీగా నామకరణం

ఎలక్షన్, సెలెక్షన్,

7లో..

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



### - ఆ రెండు పనులు చేయాలని వినతి

- తెలంగాణలో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి
- చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించాలన్న కేంద్రమంత్రి
- రేతిఫైల్, ఆల్ఫా హోటల్ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్ల విషయమై చొరవ చూపాలన్న కిషన్ రెడ్డి

7లో..

## హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ

### - రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

7లో..

## పవన్ కళ్యాణ్ నోట మళ్లీ హైడ్రా మాట

### -బుడమేరు విషయంలో కీలక వ్యాఖ్యలు



**కాకినాడ (ప్రశ్న న్యూస్)** కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో, పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించినట్లు చెప్పారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు పిఠాపురం ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 'వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో గొల్లప్రోలులో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతుంది. జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొన్నారు. ఎకరా భూమి మార్కెట్ ధర రూ. 30 లక్షలు కాగా, రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై కలెక్టర్ తో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రజల బాధలు చూసి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాను. వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింది. పంచాయతీలను

7లో..

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంప దెబ్బ

### - స్పందించిన కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. రాబోయే నాలుగు వారాల్లోగా ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ

7లో..

## ఆ బోట్లు వైసీపీ నేతలవే

### - ప్రకాశం బ్యారేజీ ఘటనపై అధికారుల నివేదిక



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇటీవల ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించారు. ఈ ఘటనలో కుట్రకోణం ఉందని తెలిపారు. డ్యాంను ఢీకొన్న బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవేనని నిర్ధారించారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్, ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ల నెంబర్ల ద్వారా వాటి యజమానులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఏపీ-ఫోర్-ఎం-ఎస్బి-0022, ఏపీ-ఫోర్-ఎం-ఎస్బి-0023,

7లో..

# ఎందుకీ 'హైడ్రా'మాలు

## - బిడ్డ రాగానే కేసీఆర్ యాగాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మండిపడ్డారు. గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విరక్తి మొదలైంది

కరీంనగర్ లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విరక్తి మొదలైంది. అతి తక్కువ కాలంలో ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ...హైడ్రా పేరుతో డైవర్ట్ చేస్తూ హైడ్రామాలాడుతోందని మండిపడ్డారు.

### అక్కడ పర్మిషన్లు ఎందుకిచ్చారు.. ఎందుకు కూలుస్తున్నారు

తానూ మొదట హైడ్రాకు సపోర్ట్ చేశానని, పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్థించానని, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

### తెలంగాణలో బీఆర్ఎస్ కు నో ఎంట్రీ బోర్డు

బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారన్నారు . కేసీఆర్ ఎన్ని యాగాలు చేసినా ఉపయోగం లేదన్నారు బండి సంజయ్ .బిడ్డ జైలు నుంచి బయటకు రాగానే యాగం చేస్తున్నాడు. చేతనైతే వరదలవల్ల నష్టపోయిన వారి కోసం కేసీఆర్ యాగాలు చేయాలని డిమాండ్ చేశారు.

### వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నా కేసీఆర్ స్పందించరా?

రాష్ట్రమంతా భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతుంటే కేసీఆర్ కనీసం ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి మోదీ, హోంమంత్రి అమిత్ షా సీఎంతో మాట్లాడారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాష్ట్రంలో ఏరియల్ సర్వే చేశారు. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ వరద బాధితులను పరామర్శించలేదు? ఎందుకో చెప్పాలన్నారు. అందుకే ప్రజలంతా ఆయనకు ' నో ఎంట్రీ' బోర్డు పెట్టేశారన్నారు.



## వైభవంగా ఉప్పల్ గణనాథుడి లక్ష్మబిల్వ, పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి భారీగా హాజరైన భక్తులు





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రింగ్ రోడ్డు రాఘవేంద్ర నగర్ కాలనీలో వైభవంగా భారీ వినాయకుడికి పూజలు చేశారు.
ఈ మేరకు సోమవారం లక్షబిల్వ, పుష్ప అర్చన చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీ గణేష్ అసోసియేషన్ మండలి కార్యవర్గం సభ్యులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రంగంలోకి దిగిన నారా లోకేష్

## - బుడమేరు కథ కొలిక్కి వస్తోంది



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** బుడమేరు గండ్ల లీకేజ్ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారా లోకేష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం విజయవాడలో సంబంధిత అధికారులు, జనవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుతో సమావేశం అయిన మంత్రి నారా లోకేష్ విజయవాడ వరద బాధితులను వీలైనంత త్వరగా ఆదుకోవడానికి ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బుడమేరు దగ్గర యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో గండ్లు పడిన చోట సీపేజీ లీకేజ్ 500 క్యూసెక్కుల నుంచి 200 క్యూసెక్కులకు వరద నీరు తగ్గిందని అన్నారు. బుడమేరు నుంచి వస్తున్న వరద నీరును ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. బుడమేరు గండ్లను పూడ్చి వేసిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం అయ్యాయి. బుడమేరు గండ్లు పూడ్చిన చోట సుమారు ఆరు మీటర్ల ఎత్తు పెంచుతున్నారు. బుడమేరు గండ్లు పూడ్చిన చోట ఎత్తు పెంచుతున్న పనులను డ్రోన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న మంత్రి నారా లోకేష్ ఆ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇదే సమయంలో బుడమేరు గండ్లు పూడ్చిన చోట ఎత్తు పెంచుతున్న వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్న మంత్రి నారా లోకేష్ వాటి పనులు వేగవంతం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు వరద నష్టంపై అంచనా పర్యవేక్షణ కోసం 36 మంది ప్రజాప్రతినిధిలను నియమించారు. నష్టపరిహారం అంచనా, వరదద బాధితులకు అందుతున్న సహాయం గురించి వివిద శాఖల అధికారులతో చర్చలు జరుపుతున్న మంత్రి నారా లోకేష్ బాదితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని మంత్రి నారా లోకేష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సంబందిత అదికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు కూడా చర్చలు జరుపుతూ బడమేరు లీకేజ్ ను సోమవారం సాయంత్రం లోపు అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## మాకు సన్మానాలు వద్దు సాలారీలు కావాలి

### మద్ది పద్మ గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్



మంథని (ప్రశ్న న్యూస్) టీచర్లకు రావలసిన జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, టీచర్లకు సన్మానాల పేరుతో కొద్ది రోజులు సద్దుమణిగించే నెపంతో కాలక్షేపం చేస్తున్నారు ఈ ట్రస్మా యజమాన్యాలు. నిన్న జరిగిన ట్రస్మా సన్మానాలలో టీచర్లందరు సెప్టెంబర్ 2024 వరకు వేతనాలు అందుకున్నారా? మీ యాజమాన్యాలు మీకు వేతనాలు ఇచ్చారా? నిజాయితీగా చెప్పండి. 99% ఇవ్వలేదు ఎక్కడో ఒక్కరు ఇద్దరు 1%మాత్రమే సెప్టెంబర్ 2024వరకు వేతనాలు తీసుకున్నారు. సన్మానాల వెనుక అసలు కథ మరోసారి టీచర్లను ఓట్లు అడగచ్చు అనే స్వార్ధంతో స్వార్ధ రాజకీయాలు చేస్తూ అమాయకపు టీచర్లను వారి వలలో వేసుకోవాలని చూస్తున్నాయి ఈ తిమింగలాలు. తస్మాత్ జాగ్రత్త మిత్రులారా!! రాబోయే %మీాజ% ఎలక్షన్ కోసం ట్రస్మా నాయకులు టీచర్ల పైన ఎన్నడూ లేని విధంగా సవతి ప్రేమను ఒలకబోస్తున్నారు అందుకే ఈ సన్మానాలు అంటూ నానా హడావిడి చేశారు. నిజంగానే టీచర్ల శ్రమను గుర్తించినట్లయితే జీతాలు ఇవ్వండి ఇంక్రిమెంట్ లు ఇవ్వండి బోనస్ లు ఇవ్వండి మీ లాభాల్లో కొంత అందించాలని, మాకు సన్మానాలు వద్దు సాలరీలు కావాలని అన్నారు మద్ది పద్మ. ఉద్యోగ భద్రత లేదు అర్థంతరంగా విధుల్లోంచి తొలగించడం జీతాల్లో కోతలు విధించడం అసలు ఏనాడూ టీచర్లను గౌరవంతో చూడరు ఒక వర్కర్ లాగానే ట్రీట్ చేస్తారు. ఇప్పుడు ఎనలేని గౌరవం కనబరుస్తున్నారు అంటే అది వారి స్వార్ధ రాజకీయాల కోసమే. టీచర్లు ఓటు ఎవరికి వేస్తారు అనేది వారి వ్యక్తిగతం మీ దగ్గర పని చేస్తున్నారు కదా మేము చెప్పిన వాళ్ళకే వేస్తారు అనేది యాజమాన్యాల భ్రమ ఎందుకంటే గత ఎమ్మెల్యే ఎలక్షన్ అప్పుడే నిరూపితం అయింది అది దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది అసలు యజమాన్యాలు విద్యార్థుల విద్య కోసం స్కూల్ కోసం పట్టించుకోకుండా ఇలాంటి బురద రాజకీయాలు చేసి మీ విలువను మీరే పోగొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రైవేట్ టీచర్లంటే మాకు కుటుంబాలు ఉన్నాయి మాకు చాలానే సమస్యలు ఉన్నాయి ప్రభుత్వం నుండి ప్రతి ప్రైవేట్ టీచర్ కి ఇందిరమ్మా ఇల్లు, ఆరోగ్య శ్రీ, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం, ప్రభుత్వం నుండి రావాల్సిన లబ్దిలు మా ప్రైవేట్ టీచర్లకు అందించాలని ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అందేలా చూడాలని కోరారు

# తీరం దాటిన తీవ్ర వాయుగుండం

## - ఏపీలోని ఈ జిల్లాల్లో భారీ వర్షాలు - తెలంగాణలో మరో 3 రోజులు వానలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం భారత వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్టుగానే ఒడిశాలోని పూరీ దగ్గర ఉదయం 11:30 గంటలకు తీరం దాటింది. దీని ప్రభావం రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. వాయుగుండం అదే తీవ్రతతో సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగుతూ బలహీనపడుతుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం అంచనా వేస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అటు, తూ.గో, పశ్చిమగోదావరితో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, విశాఖ, తూ.గో జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 - 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు, వాయుగుండం ప్రభావంతో దక్షిణ ఒడిశా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మల్కాన్‌గిరిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

### సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై ఆయన అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుడమేరు వరద ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులను ఆరా తీశారు.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూ.గో జిల్లాల కలెక్టర్లతో ఆయన మాట్లాడారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్టతను డ్రోన్ల ద్వారా అంచనా వేయాలని సూచించారు. వరద తగ్గిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేయాలని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని నిర్దేశించారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు అందించాలన్నారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని పేర్కొన్నారు. అటు, విజయవాడలోని కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### తెలంగాణలోనూ..

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లోనూ కొన్నిచోట్ల వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆర్థిక సాయం అందజేత

### - ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ బాలరాజ్



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) గత 20 రోజుల క్రితం కొటాల్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తపల్లి నర్సయ్య ఆనారోగ్యం కారణంగా మరణించడం తో తీవ్రదుక్కంలో ఉన్న భార్య కొత్తపల్లి లక్ష్మి కి చెందిన నివాస గుడిసె నిన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడం గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదేశానుసారం ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ బాలరాజ్ స్థానిక పార్టీ నాయకులతో కలిసి బాధిత మహిళను పరామర్శించి తక్షణ సాయం క్రింద 5000 ఆర్థిక సాయం అందించి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధర్పల్లి పిఎసిఎస్ చైర్మన్ చలిమెల మల్లికార్జున్, చెలిమెల శ్రీనివాస్, అరుగుల బాలయ్య,, కుమ్మరి గుండయ్య, ఏఎల్ గంగా నరసయ్య, రిక్క దినాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణేష్ ని పూజలు



మేడిపల్లి (ప్రశ్న న్యూస్ ) ఉప్పల్ సాయిబాబా కాలనీ రోడ్ నెంబర్ 8 లో గల అర్జున్ హైట్స్ లో విఘ్నేశ్వరునికి అసోసియేషన్ సభ్యుల ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దేవరాజ్, సునీల్, అధ్యక్షులు మండువ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి కాశెట్టి సుధాకర్, ట్రెజరర్ శ్రీధర్, అసోసియేషన్ సభ్యులు నవీన్ లు, వెంకటరమణ,నాగ రాజు,ఈశ్వర్, రణధీర్ రెడ్డి,అశోక్, సంతోష్, శ్రీనివాస్, రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ కమీషన్ చెర్మెన్‌కి శుభాకాంక్షలు తెలిపిన గుండ్లపల్లి సత్యనారాయణ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బిసి కమీషన్ కు నూతనంగా నియమించిన చైర్మన్,మెంబర్లు గోపిశెట్టి నిరంజన్,జయప్రకాష్,సురేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించిన సంచరాజాతుల జాతీయ నాయకులు సీనియర్ న్యాయవాది గుండ్లపల్లి సత్యనారాయణ,పసుపులేటి ప్రసాద్,జిల్లా రమణ రావు తదితరులు పాల్గొన్నారు.



# కాటారం సబ్ డివిజన్లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

**అర్హత కలిగిన రైతులు అధైర్య పడొద్దు. మంత్రి శ్రీధర్ బాబు**



మంథని (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అర్హత ఉన్న రైతులందరికీ రుణ మాఫీ అవుతుందని తెలిపారు.కొంత మంది ప్రతి పక్ష నాయకులు సాంకేతిక పరంగా బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు పకృతి వైపరీత్యం తో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్ట జరిగింది స్వయానా ముఖ్య మంత్రి మంత్రులు ఎంఎల్ఏ లు మా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉండి సహాయక చర్యలు చేపట్టి వారినీ ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారు ఎప్పుడు లేని విధంగా వరద సహాయ చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణనాష్టం కానీ ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు పెద్ద ఎత్తున జరగకుండా ప్రయత్నం చేశాం. నష్టం జరిగిన కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు వారి ప్రభుత్వ హాయం లో గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన పంటనష్టం జరిగిన ఇండ్లు కూలీ పోయిన ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదుమా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్ట వచ్చిన జిల్లా యంత్రంగా తో పూర్తి స్థాయిలో సర్వే చేపించి పంట నష్ట పరిహారం చెల్లిస్తామని రాబోయే కాలంలో ప్రతి రైతు కి అండగా ఉంటామని తెలిపారు అదే విధంగా ఇలాంటి విపత్తు సమయం లో సహాయక చర్యల్లో పాల్గొనక బదులు ఇలాంటి రాజకీయాలు చేయొద్దని తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎవరికి వారే యమునా తీరే

**- అంతా మా ఇష్టం అంటున్న అధికారులు**

**- అధికారుల తీరు మారకుంటే అభివృద్ధి శూన్యం**



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఉన్న కార్యాలయాలలో పని చేసే అధికారులు సకాలంలో రాలేకపోతున్నారు. ధర్పల్లి మండలం లో (ఎమ్ పి డి ఒ),(ఎమ్ .ఆర్ .ఒ ) ప్రజా ఆఫీసులలో ఉన్నత అధికారులు చాలా ఆలస్యంగా వస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కానీ నేను నా వర్క్ మీద సోమవారం ఆఫీస్ కి వెళ్తే 10 నుంచి 11 గంటల దాకా ఎవరు రాలేరు. 11 గంటలకి ఎంపిడిఓ వచ్చారు. ఇంత నిర్లక్ష్యం అయితే ఎలా.? అంటూ అంసర్ నాయక్ అన్నారు.

## ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని అన్నారు.





మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ. సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు.

# మంథని మునిసిపల్ పరిధిలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇనుముల సత్యనారాయణ

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని %ా×% . వివరాలలోకి వెళితే మంథని టౌనుకు చెందిన మండల మల్లారెడ్డి అనే వ్యక్తి కి 302 గజాల ఇంటి స్థలం కలదు. ఇట్టి స్థలంలో మున్సిపల్ అనుమతులు పొంది ఇంటి నిర్మాణం చేసుకుంటున్న క్రమంలో మంథని కి చెందిన మాజీ ఉపసర్పంచ్ అయిన ఇనుముల సత్యనారాయణ , తనకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని లేనియెడల ఇట్టి నిర్మాణాన్ని అడ్డుకుంటానని బెదిరించి మున్సిపల్ అధికారులకు తప్పుడు ఫిర్యాదు ఇవ్వగా, బాధితుడు హైకోర్టును ఆశ్రయించి, హైకోర్టున ద్వారా నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉత్తర్వులు పొందినాడు, అయినప్పటికీ సదరు ఇనుముల సత్యనారాయణ అను వ్యక్తి తన గన్మెన్తో వచ్చి డబ్బులు ఇవ్వకపోతే నీ ఇంటిని కూల్చి వేయిస్తాను, గతంలో హైకోర్టులో పిల్ వేసి మంథనిలోని చాల ఇండ్లను కూలగొట్టించినానని, నీకు కూడా అదే గతి పడుతుందని బెదిరించినాడని.

ఇట్టి వేధింపులు తాళలేక బాధితుడు గత ఆగస్టు 20వ తేదీన రూపాయలు రెండు లక్షలు చెల్లించినాడు, మిగతా మూడు లక్షల ఇవ్వాలని మళ్ళీ బాధితుడ్ని తన గన్ మెన్ ని అడ్డుపెట్టుకొని బెద్రిస్తున్నాడు అని, గతంలో అనేక మందినీ ఇలాగే ఇబ్బందులకు గురిచేసి వారి వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయడమైనది.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి

# ప్రభుత్వం కృషి చేయాలి



**పెద్దపల్లి** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరై కలెక్టరేట్ నుండి అమరవీరుల స్తూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక అనేక పోరాటాలు చేసామని ఎన్నో అవమానాలు ఆటుపోటులు భరించుకుంటూ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించామని రాష్ట్రం వస్తే తమ జీవితాలు , ప్రజల జీవితాలు బాగుపడతాయని ఎన్నో ఆశలతో రాష్ట్రాన్ని సాధించుకుంటే గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉద్యమకారులు ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయి జీవితాలే భారంగా బతుకుతున్నారని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులకు తగిన గౌరవం , సముచిత స్థానం కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని సీఎం , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యేలు ఉద్యమకారుల సంక్షేమంపై ఆలోచించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఉద్యమకారులు 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ జిల్లా ఉద్యమకారులకు అండగా నిలవాలని చీమ శ్రీనివాస్ అన్నారు. తమ జీవితాలను త్యాగం చేస్తేనే ఈ రాష్ట్ర ఏర్పడిందని మన నీళ్లు నిధులు నియామకాల కోసమే పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ నూనె రాజేశం , శంకర్ , సురేందర్ , సుధాకర్ , రవి, భాస్కర్, రాజు, సదాశివ , కుమారస్వామి శ్రీనివాస్ , రాములు , కనకయ్య , సదానందం , అంజి , ధనుంజయ్ , గగన్ , మల్లయ్య , తిరుపతి , చంద్రయ్య ,కోమరయ్య , సమయ్య ,కిటస్వామి , రౌతు సందీప్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు , నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి** కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషాదినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. కాళోజి సామాన్య నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. గుర్తింపు కావాలని ఏనాడు ఆయన కోరుకోలేదని, జీవితకాలం ఆత్మగౌరవంతో బతికారని, అన్యాయాన్ని ఎదిరించి నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు.స్వతంత్ర భారత పోరులోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ ఎంతో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని అన్నారు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజినేనని తెలిపారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. నిత్య సత్యవాక్యాలు ఆయన కవిత్వంలో ఎన్నో ఉన్నాయని, సాగిపోవుటే బ్రతుకు, ఆగిపోవుటే చావు అని, ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశని హెచ్చు తగ్గులున్న చోట చచ్చిపోవు సమభావం, సమభావం లేని చోట సామ్యవాదం అవుత ఇలాంటి మాటలు ఎన్నో అధికార దాహాన్ని, రాజ్యకాంక్ష వంటి ప్రజల గొడవలన్నీ నా గొడవలని అన్యాయాన్ని ఎదిరిస్తూ ప్రతి ఒక్కరి గుండెల్లో స్వేచ్ఛ పతాకాన్ని ఎగరేయాలని పరితపించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని తెలిపారు. కాళోజి కవిత్వం సమాజంలో జరిగిన, జరుగుతున్న సంఘటనలకు, ఎప్పటికప్పుడు స్పందించి చేసిన అభిప్రాయ ప్రకటనలేనని, నేను కవిని కావాలని కవిత్వం రాయలేదు, ఆనందమో, విషాదమో కలిగినప్పుడు నాకు తోచిన మాటలు రాశానని, అది విన్నవాళ్లకు నచ్చిందని, అందులో కవిత్వం ఉన్నదని నేను అనలేదని, ఉన్నదని మీరంటే సంతోషమే అనేవారని అన్నారు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమని, తన మరణానంతరం పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల,వాహనదారుల సమస్యలపై స్పందించిన తుగ్గలి ఎస్సై

**- కాంట్రాక్టర్ సహాయంతో రోడ్డుకు మరమ్మత్తులు**



**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలోని రైల్వే బ్రిడ్జి నందు అధిక వర్షాల వలన రోడ్డు దెబ్బతిని ఏర్పడిన పెద్ద గుంతల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు,ప్రజల పట్ల తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.గత కొద్దిరోజులుగా బ్రిడ్జి నందు ఏర్పడిన గుంతల సమస్యలను పరిష్కరించాలని పలు పత్రికలలో ప్రచురించిన కూడా సంబంధిత రైల్వే,ఆర్ అండ్ బి అధికారులు ఎవరు స్పందించలేదు.బ్రిడ్జి సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు ధర్నా చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదు. వాహనదారుల మరియు ప్రజల ఇబ్బందులపై తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి స్పందించి ఆదివారం రోజున పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కొత్తూరు శివరాముడు సహకారంతో జెసిబి ద్వారా రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ తో గుంతలను పూడ్చారు. గుంతలు పూడ్చడంతో వాహనదారులు మరియు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలను కొనసాగిస్తున్నారు.దీనిపై పలువురు వాహనదారులు,గ్రామస్తులు తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి ను,కాంట్రాక్టర్ శివరాముడు ను అభినందించారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు సంతోష్ కుమార్, కాలేరు వినయ్ పాల్, మహేశ్వర్ రెడ్డి, హరిబాబు, కె. సాయి తేజ, కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్ రావు, డేవిడ్ (దేవుడు), వి. సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్'లో బీసీ సంఘాల ప్రతినిధులకు మొండి చేయి : మణిమంజరి సాగర్

**- బీసీ ఉద్యమకారులను విస్మరించిన రేవంత్ సర్కార్**

**- కులాల మీద పట్టున్న బీసీ సంఘాల ప్రతినిధులకు మొండిచేయి**

**- బీసీ సంఘాల ప్రతినిధులను కమిషన్ సభ్యులుగా తీసుకోవాలని విజ్ఞప్తి**

**- సిఎం మరోసారి ఆలోచించాలంటున్న బీసీ సంఘాలు**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ సహ సభ్యుల నియామకంలో తెలంగాణ ప్రభుత్వం బీసీ సంఘాలకు , మహిళా సంఘాలకు అన్యాయం చేసిందని తెలంగాణ బీసీ మహిళా సంఘం ప్రెసిడెంట్ మణిమంజరి సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు.కమిషన్ లో పార్టీ నేతలకు పెద్ద పీట వేశారని , ఎన్నో ఏళ్లుగా బీసీ కులాలతో కలిసి పనిచేస్తున్న కుల సంఘాల ప్రతినిధులకు చోటు దక్కుతుందని ఆశించినట్లు ఆమె తెలిపారు.ప్రతి సంవత్సరం బీసీ కులాలతో కలిసి పెద్ద ఎత్తున సమావేశాలు , ధర్నాలు, దీక్షలు చేశామని , ఇటీవలే ఆల్ ఇండియా బీసీ సమావేశాలను విజయవంతం చేశామని , దేశవ్యాప్తంగా బీసీల కోసం తాము 20 ఏళ్లుగా కృషి చేస్తున్నామని తెలిపారు.బీసీ కులాల వెనుకబాటుతనం గురించి , వెనుకబడిన తరగతుల మహిళల స్థితిగతులపై బీసీ సంఘాల ప్రతినిధులకు పూర్తి అవగాహన ఉంటుందని చెప్పారు.కానీ బీసీ సమస్యల పరిష్కారానికి సంఘ నాయకులకు కమిషన్ లో ప్రాధాన్యత లభించలేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ కమిషన్ అంటే కేవలం కులాలను కలపడం , మరి కొన్ని కులాలను తొలగించడం మాత్రమే కాదని , బీసీలకు రాజ్యాధికారంలో బీసీ కమిషన్ బాధ్యత ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని , మహిళలకు సైతం 33 శాతాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలు రాజకీయంగా ఎదిగితే తప్ప బీసీ కమిషన్ లక్ష్యం నెరవేరదన్నారు.బీసీ మహిళా సంఘం తరుపున తాము రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు పర్యటించి బీసీ కులాల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని మరోసారి నిర్ధారణ అయిందన్నారు. ఇందులో మహిళలు మరీ వెనుకబడి ఉన్నారని , బీసీ కమిషన్ లో బీసీ సంఘాల వాళ్లకు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల బీసీలకు ప్రభుత్వం పూర్తి స్థాయి న్యాయం చేస్తున్నదన్న నమ్మకం తమకు లేదని అన్నారు. కేవలం తమ ఆదేశాలు పాటించే కాంగ్రెస్ పార్టీ నేతలకే సారథ్య బాధ్యతలు అప్పగించారని , ఆయన ప్రభుత్వానికి బీసీ సమస్యలు పూర్తి స్థాయిలో చెప్పగలరా అని సందేహం వ్యక్తం చేశారు. బీసీ కులాలకు న్యాయం జరగాలంటే బీసీ సంఘాల నుంచి బీసీ కమిషన్ లో ప్రాతినిధ్యం ఉండాలని ఇప్పటికైన మరో ఇద్దరు సభ్యులను కమిషన్ లోకి తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నట్లు మణిమంజరి సాగర్ కోరారు.

# అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వ యంత్రాంగం లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇరిగేషన్ అధికారులతో భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గడిచిన కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేసారని అభినందిస్తూ వర్షాలు పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగించాలని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరానికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలకు చెరువులు అలుగులు పోస్తున్నాయని చెరువులు పటిష్ఠతకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

**జయశంకర్ భూపాలపల్లి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా బలపడుతోందని, దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రెండు రోజులు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలుఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీరు చేరి ప్రమాదకరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని అట్టి రహదారుల్లో రవాణా నియంత్రణకు భారికేడింగ్, ట్రాక్టర్లు వంటి వాహనాలు అడ్డుపెట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. చెరువులు పటిష్ఠతను పరిశీలిస్తూ పరి రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని ప్రమాదం పొంచిఉందని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని తెలిపారు. పశు వులను మేతకు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, ముంపు గ్రామాల్లో ఎత్తైన ప్రదేశంలో పశు వులు ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తువేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

# మందులేని వైద్యంతో అనారోగ్యాలు మాయం

**- హైదరాబాద్ నేరేడ్మెట్ లో శిక్షణ తరగతులు, చికిత్స శిబిరం - ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఎందుకంటే కల్తీ ఆహారం ఒకవైపు, ఆరోగ్యం పై మన నిర్లక్ష్యం మరోవైపు మనలను నిత్యం అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. కానీ ఇప్పుడు వంశీ హెూలీ స్టిక్ ఆధ్వర్యంలో ఎలాంటి మందులు లేకుండా కేవలం ఆక్యుపంచర్ చికిత్సతో ఎలాంటి రోగానైనా తగ్గించుకోవచ్చున్న సంకల్పంతో వంశీ కృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హైదరాబాదులోని నేరేడుమెట్ నందు వంశీ యూనివర్సల్ డెంటల్ క్లినిక్ భవనంలో అయిదవ అంతస్తు నందు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ మధ్యాహ్నం వరకు ట్రైనింగ్ క్లాసులు చికిత్సలు నిర్వహిస్తున్నారు. మీ ఆరోగ్య సమస్యలను ఏవైనా ఉంటే ఇక్కడికి వచ్చి చికిత్స నిర్వహించుకోవచ్చు అదే కాకుండా మీరు ఆక్యుపంచర్ నేర్చుకోవాలనుకుంటే ఈ నెంబర్లకు సంప్రదించండి. వంశీ కృష్ణ 9542702549.. 7801027649.



# అఖండ నంది అవార్డుల ప్రధానోత్సవం

**- వివిధ సేవలలో అవార్డులు పొందిన 40 మంది**
**- ఈ అవార్డులతో మాలో సేవా కార్యక్రమం పై బాధ్యత ఇంకా పెరిగింది**









**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గోల్డెన్ సూపర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్, మోర్ఢ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఖండ నంది అవార్డ్స్ ట్రెడిషనల్ ఫ్యాషన్ షో కార్యక్రమాన్ని నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో వంశీ హెూలీ స్టిక్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు ర్యాంకు వాక్ చేసి చూపరులను అలరించారు.
తరువాత వివిధ సేవలలో ప్రతిష్ట కలిగిన దాదాపు 40 మంది ఈ అఖండ నంది అవార్డును పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంది అవార్డులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని మాకు మరింత బాధ్యత పెరిగింది అన్నారు. సమాజ సేవా కార్యక్రమంలో ఉన్న వారిని గుర్తించి వాళ్లకు అఖండ నంది అవార్డులు ప్రదానం చేయడం ఎంతో గొప్ప విషయమని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వంశీ వెల్నెస్ సెంటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ వ్యవహారశైలితో అంతర్జాతీయ వేదికపై మసకబారుతున్న దేశ ప్రతిష్ట

**- పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు**

**న్యూ డిల్లీ** నిరుద్యోగంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటన పట్ల పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. నిరుద్యోగ గణాంకాలు ఆయనకు ఎక్కడ నుంచి వచ్చాయో తనకు తెలియదని మంత్రి వ్యాఖ్యానించారు. రామ్మోహన్ నాయుడు సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో ఇవాళ ఎన్నో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.సరైన శిక్షణ ద్వారా యువతకు అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ నిరంతర ప్రక్రియని, దీన్ని తాము కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విదేశీ గడ్డపై రాహుల్ గాంధీ ఇలా మాట్లాడటం తగదని అన్నారు. గత పదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచామని చెప్పారు.ఇతర దేశాలకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ దేశాన్ని అవమానించేలా మాట్లాడటం సరైంది కాదని మంత్రి దుయ్యబట్టారు. దేశంలో పరిస్థితిని మెరుగుపరిచేందుకు సాయపడేలా రాహుల్ గాంధీ ప్రయత్నించాలని హితవు పలికారు. రాహుల్ వ్యవహారశైలితో అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ట మసకబారుతుందని రామ్మోహన్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలతో వణికిపోతున్న ఉత్తరాంధ్ర

- వాయుగుండం ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం
- తాండవ జలాశయంలో ప్రమాదకర స్థాయికి చేరిన నీటిమట్టం
- ఏలూరు, కైకలూరు, గుడివాడ, మొండికోడు మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- జీకే వీధి మండలం చట్రాయిపల్లి వద్ద విరిగిపడ్డ కొండచరియలు

**విశాఖపట్నం** భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర వణికిపోతున్నది. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో అనకాపల్లి జిల్లాలోని తాండవ జలాశయంలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. అధికారులు రెండు గేట్లు ఎత్తి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.ఏలూరు జిల్లాలోని కొల్లేరుకు వరద క్రమంగా పెరుగుతున్నది. దీంతో లంక గ్రామాల ప్రజలు భయాందోళనల్లో ఉన్నారు. ఏలూరు, కైకలూరు, గుడివాడ, మొండికోడు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తమ్మిలేరుకు వరద ఉధృతి కొనసాగుతుండటంతో ఏలూరు-శనివారంపేట కాజ్‌వేపై వరద నీరు ప్రవహిస్తున్నది. ఈ నేపథ్యంలో కొల్లేరు, తమ్మిలేరు పరీవాహక ప్రాంత ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.అల్లూరి జిల్లాలోని చింతపల్లి ఏజెన్సీలో ఉన్న జీకే వీధి మండలం చట్రాయిపల్లి వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి.

దీంతో గిరిజనుల ఇండ్లు ధ్వంసమయ్యాయి. కొండచరియల కింద చిక్కుకుపోయిన నలుగురిని గ్రామస్తులు కాపాడారు. సమాచారం అందుకున్న సీలేరు ఎస్ఐ ఆధ్వర్యంలో బృందం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది.
కాగా, సీలేరు ఘాట్ రోడ్డులోనూ కొండచరియలు విరిగిపడ్డారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రాను కలిపే నర్సీపట్నం-భద్రాచలం అంతర్రాష్ట్ర రహదారిలో దాదాపు 16 కిలోమీటర్ల మేర పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. హైవేపై బురద, రాళ్లు పేరుకుపోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం చెందింన ప్రభుత్వం

**- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**అమరావతి** వరద సహాయక చర్యల్లో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వైఎస్ జగన్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు.బుడమేరుకు 1964లో వరదలు వచ్చినప్పుడు 10 మంది మరణించారని కాకాణి తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి చెప్పే చంద్రబాబు.. వరద తీవ్రతను ఎందువల్ల గుర్తించలేదని ప్రశ్నించారు. నీటిని విడుదల చేయాలని అధికారులు చెబుతున్నా.. ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని.. ఎందువల్ల పునరావాస కేంద్రాలకు తరలించలేకపోయారని నిలదీశారు.హైదరాబాద్‌లో హైడ్రా కంటే ముందే ఏపీలో వైఎస్ జగన్ అక్రమ కట్టడాలను కూల్చడం ప్రారంభించారని కాకాణి గుర్తు చేశారు. హైడ్రా చర్యలను ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రశంసిస్తోందని.. అదే గతంలో అక్రమ కట్టడాలను పడగొడితే మాత్రం గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. వైఎస్ జగన్ మోకాలు లోతు వరద నీటిలో దిగి పరామర్శలు ప్రారంభించిన తర్వాతే చంద్రబాబు నీళ్లలోకి దిగారని అన్నారు.వరద బాధితుల సహాయం అందించేందుకు వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రేషన్ వాహనాలనే ఇప్పుడు వాడుతున్నారని కాకాణి అన్నారు. వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడకుండా ఉండేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే ప్రకాశం బ్యారేజికి వైసీపీకి చెందిన బోట్లు వచ్చాయని చెబుతున్నారని అన్నారు. వరదల్లో ప్రాణాలు పోయిన అన్ని మరణాలను చంద్రబాబు హత్యలుగానే పరిగణించాలని అన్నారు.

## ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు అరెస్టు

**విజయవాడ** ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన పడవలు వైసీపీ నేతలవేనని గుర్తించారు. ఈ క్రమంలోనే ఇద్దరు నిందితులను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు.ప్రకాశం బ్యారేజిని ఢీకొట్టిన పడవల్లో మూడింటిని కుక్కలగడ్డ ఉషాద్రికి చెందినవిగా పోలీసులు గుర్తించిన సంగతి తెలిసిందే. దీంతో ఉషాద్రిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు సూర్యపాలెం వాసి కోమటిరెడ్డి రామ్మోహన్‌ను కూడా అరెస్టు చేసి విజయవాడ కోర్టుకు తరలించారు.భారీ వరదల నేపథ్యంలో ఈ నెల 1వ తేదీన బ్యారేజి కౌంటర్ వెయిట్లను పలు బోట్లు ఢీకొట్టాయి. దీంతో 67, 69, 70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. ఇందులో మూడు పడవలపై వైసీపీ పార్టీ రంగులు ఉండటం పలు అనుమానాలకు తావిచ్చింది. పైగా ఆ బోట్ల కోసం ఇప్పటివరకు వాటి యజమానులు ఎవరూ రాలేదు.

## వరంగల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వరంగల్** భారతీయ జనతా పార్టీ సభ్యత్వం అంటే భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయినట్టేనని బిజెపి నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. వరంగల్ నగరంలోని రాధాకృష్ణ గార్డెన్స్ లో వరంగల్ జిల్లా సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు గంట రవి ఎ ధర్మారావు కుసుమ సతీష్ కె శ్రీధర్ అశోక్ రెడ్డీ పాపా రావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్బంగా బూర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకునేటప్పుడు సభ్యులకు అవగాహన కల్పించి వారిపై వారే సభ్యత్వం తీసుకునే విధంగా చేయాలని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం దేశం మొదట తర్వాతనే పార్టీ అనే విధంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజల వద్దకు వెళ్లి సభ్యత్వ నమోదు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి బూత్ నుండి 200 మందికి సభ్యత్వం ఇచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని, పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో ప్రజలు చిన్న తీర్పుగా భావించి సభ్యత్వం చేయాలని, ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వాలు నమోదు చేసి పార్టీని అభివృద్ధి వైపు నడిపించాలని బిజెపి నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం

**- రేవంత్‌ను సచివాలయంలో ఉంచి తాళమేసే రోజులొస్తాయి..**
**- సీఎంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్**



**హైదరాబాద్** సీఎం రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే టీచర్లకు సరిగా జీతాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్.. గురుకులాల అద్దె భవనాలకు బిల్లులు చెల్లించకపోవడంతో.. గేట్లకు తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.రోమ్ నగరం తగలబడి పోతుంటే కోటలో కూర్చొని ఫిడేలు వాయించినట్లుగా తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఉందని ఆర్ఎస్పీ విమర్శించారు. ఉదాహరణకు.. సోమవారం ఉదయం వనపర్తి జిల్లాలో గురుకుల డిగ్రీ కళాశాల, పెద్దమందడి పాఠశాలలకు గత తొమ్మిది నెలలుగా అద్దె చెల్లించలేదు. దీంతో బిల్డింగ్ ఓనర్ వందల మంది పిల్లలు లోపల ఉండగానే బయటనుండి తాళం వేసుకొని పోయాడు. కిరాయి చెల్లిస్తేనే ఉపాధ్యాయులను లోపలికి పోనిస్తాను అంటున్నడంట! మరోవైపు ముఖ్యమంత్రి గారేమో హైడ్రా మత్తులో మునిగితేలుతున్నరు! అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు.సీఎం రేవంత్ రెడ్డి గారూ.. పేదల ఇళ్లను కూల్చి రాక్షసానందం పొందడం కాదు.. దమ్ముంటే ప్రజల్లో తిరిగి వాళ్ల కన్నీళ్లు తుడవండని సూచించారు. లేకపోతే త్వరలోనే ప్రజలు మిమ్మల్ని సచివాలయంలో పెట్టి బయటనుండి తాళమేసే రోజులు వస్తాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

## వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి దేవాలయ విస్తరణ పనులకు శ్రీకారం



రాజన్న ఆలయ విస్తరణకు శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వాముల వారి ఆజ్ఞను కోరిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు,ఆలయ అధికారులు బృందం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శృంగేరి వెళ్లిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు , ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారుల, అర్చకుల బృందంరాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం, దక్షిణ కాశీగా పేరుగాంచిన, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు,ఆలయ విస్తరణ పనులను ప్రారంభించడానికి శృంగేరి పీఠం వారి అనుమతులకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి బృందం సోమవారం శృంగేరి పీఠం సందర్శించారు. రెండు మసాలా క్రితం ప్రభుత్వ విప్ శృంగేరి పీఠన్ని సందర్శించి ఆలయ విస్తరణ పై చర్చించినపుడు ఆలయా నమూనా తో రావాలని శృంగేరి పీఠాధిపతి తెలుపగా ప్రభుత్వ విప్ బృందం సోమవారం శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారికి,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారికి ఆలయ విస్తారణ నమూనాలను చూపెట్టి వారి సూచనలు సలహాల అనుగుణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టడం కోసం ఆజ్ఞను కోరారు..శృంగేరి పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారు,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారు పలు సందేహాలకు తగు సూచనలు సలహాలను ఇస్తూ, శుభమని తెలియజేస్తూ ఆలయ విస్తరణకు ముందుకు వెళ్లాలని మౌఖికంగా ఆదేశాలించారు.. త్వరలోనే శ్రీశ్రీశ్రీ జగద్గురులు శ్రీ రాజరాజశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ఇతరత్ర అభివృద్ధి పనులకు అక్కడికక్కడే తగు సూచనలు సలహాలు ఇస్తానని పేర్కొన్నారు..శృంగేరి శ్రీశ్రీశ్రీ జగద్గురులు భారతి తీర్థ స్వామి వారిని శ్రీ రాజరాజశ్వర వారి ఆలయానికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు...ఆలయ అభివృద్ధిలో ముందడుగుఒక వైపు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహకారంతో రూ. 50 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పుడు ప్రభుత్వ విప్,అధికారుల బృందం శృంగేరి వెళ్లడంతో ఆలయం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ప్రజలు, రాజన్న భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### శారద మాత అమ్మవారి దర్శనం

శృంగేరి పీఠంలోని శ్రీ శారదాంబ అమ్మవారిని ప్రభుత్వ విప్,అధికారుల బృందం వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు తో పాటు ఆలయ ఈ.వో వినోద్ రెడ్డి, దేవాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లినాయకం,శృంగేరి పీఠం తెలంగాణ భాధ్యులు శ్రీ రాధాకృష్ణ , రాజన్న ఆలయ ఈ ఈ రాజేష్, ఆలయ ప్రధాన అర్చకులు నమలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్ శర్మ,డి ఈ రఘునందన్, అసిస్టెంట్ స్థపతి గణేష్ ,ఇంజనీర్ అసిస్టెంట్ జి అంజయ్య తదితరులు ఉన్నారు...

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్ అడ్లూరి ఫైర్

**- అయనవి అబద్ధపు ఆరోపణలు**

**జగిత్యాల** ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిన్న ప్రెస్ మిట్ పెట్టి అనేక అంశాల పైన సత్యదూరమైన ఆరోపణలు చేయడం జరిగింది. వాటిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.గతంలో కరోనా వైరస్ తో ప్రపంచం మొత్తం వణికిపోతుంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కనీసం అట్టి కరోనా వ్యాధిని ఆరోగ్య శ్రీ లో చేర్చలేదు. మన ప్రాంతానికి చెందిన ఎంతో మంది ప్రజలు కరోనా బారిన పడి వైద్యం కోసం హైదరాబాద్ వెళ్తే బెడ్స్ దొరకని పరిస్థితి ఉండేది,మన ప్రాంతానికి చెందిన ఎంతమంది కరోనా బాధితులను ఆదుకున్నారో కొప్పుల ఈశ్వర్ చెప్పాలి. జ్వరాలు ప్రబలకుండా అధికారులు,గ్రామ గ్రామాన అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎప్పటికప్పుడు నివేదికలను ప్రభుత్వంకి పంపించడం జరుగుతుంది. ధర్మపురి లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నాను. మీలాగ కరోనా వస్తే ప్రజలను గాలికి వదిలేయలేదు,ధర్మపురిలో మాత శిశు ఆసుపత్రి పనులు 80% పూర్తి చేసి 20% పనులు పెండింగ్లో పెట్టారో సమాధానం చెప్పాలని అన్నారు.కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో ధర్మపురిలోని ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఐసియు యూనిట్ కి సంబంధించిన వైద్య పరికరాలను గదిలో పెట్టీ తాళం వేయడం జరిగింది. రాష్ట్ర ఖజనాను మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని మాకు అప్పగించినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జిల్లా కలెక్టర్ మాట్లాడి త్వరలోనే ధర్మపురిలో మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేస్తాం. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నావు కదా మరి ఎందుకు పెద్దపూర్ సంక్షేమ హాస్టల్ కి వెళ్ళలేదని ప్రశ్నించారు.సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి తరహాలో ఎందుకు ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయలేకపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం వరదల్లో నష్టపోయి ఆస్తినష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరికీ 17,500 రూపాయల నష్ట పరిహారం ప్రకటించడం జరిగిందివర్ష కాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. .

# జీహెచ్ఎంసిలో ప్రజావాణి

**హైదరాబాద్** జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కి నగరవాసులు భారీగా తరలి వచ్చారు. సర్కిల్, జోనల్ ఆఫీస్ లో తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం తో జీహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ కు వారంతా క్యూ కట్టారు. జీహెచ్ఎంసి కమిషనర్ కాటా అమ్రాపాలి ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన అక్కడిక్కడే సమస్యల పరిష్కారం కోసం అధికారులను
ఆదేశించారు.

# బంగాళాఖాతంలో బలపడిన తీవ్ర వాయుగుండం

**విశాఖపట్నం** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఒడిశాలోని పూరీకి 70 కిలోమీ టర్లు, గోపాలపూర్కు 140కి.మీ కళింగపట్నం కు 240 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర, వాయవ్య దిశగా గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. మధ్యాహ్నానికి ఉత్తర ఒడిశాలోని పూరీ–పశ్చిమ బెంగాల్ ప్రాంతంలోని దేగ అల మధ్య తీవ్ర వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర కోస్తాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వ తీపురం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తా యని తెలిపింది.

## క్షేత్ర స్థాయి సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**రాచకొండ** రాచకొండ పరిధిలో పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా రాచకొండ ట్రాఫిక్ వింగ్ సిబ్బందికి (500) తెల్లటి టోపీలను ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, రాచకొండ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ఈ టోపీలు ఒక చిరు ప్రశంస అని, వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అవుతుంది అని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో ట్రాఫిక్ విభాగ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కమిషనర్ తక్షణమే స్పందించి ఎండలు మరియు వర్షం నుండి సిబ్బందికి మరింత సౌకర్యాన్ని మరియు రక్షణను అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బంది అందరికి అందించనున్నారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వబడ్డ వైట్ హెల్మెట్ల బరువు సుమారు 365 గ్రాములు కాగా కొత్త ట్రాఫిక్ టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే అనగా 200 గ్రాములు తేలిక. తద్వారా రోజువారీ విధుల నిర్వహణలో ఈ టోపీలు సులభంగా ఉపయోగించడం మరియు మరింత సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.

# జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణికి నేడు 126 ఆర్జీలు

**– ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలి**

**– కమిషనర్ ఆమ్రపాలి కాట**

**హైదరాబాద్ :** ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారానికి నగరం నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చారు. కమిషనర్ ఆమ్రపాలి కాట ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఏలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు తెలియజేయాలని సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 7 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 49 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 31, ట్యాక్స్ 4, ఎల్.డబ్ల్యు,ఎస్ 4, ఎలక్ట్రికల్ 2, వెటర్నరీ 2, ఎంటమాలజీ, ఎస్టేట్స్, స్పోర్ట్స్, సి.ఎం.ఓ.హెచ్, ఇంజనీరింగ్, అడ్మిన్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి.
జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 70 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 28, శేరిలింగంపల్లి 16, సికింద్రాబాద్ 11, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో రెండు అర్జీలు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రఘు ప్రసాద్, సత్యనారాయణ, అడిషనల్ సిసిపి లు గంగాధర్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, యస్ సి పనస రెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ నారాయణ, ఎస్టేట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఆప్‌ల మధ్య చర్చలు విఫలం

**– హర్యానా అసెంబ్లీ ఎన్నికలు-2024కు**

**ఆమ్ ఆద్మీ పార్టీ తొలి జాబితా విడుదల**




**చండీగఢ్ సెప్టెంబర్ 9** : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు–2024కు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) 20 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరుగనున్నాయి. కాగా పొత్తు విషయంలో కాంగ్రెస్, ఆప్ ల మధ్య చర్చలు సఫలం కాలేదని సమాచారం. ఆప్ విడుదల చేసిన తొలి జాబితాలో కలాయత్ నుంచి అనురాగ్ ధంధ, మేహ నుంచి వికాస్ నెహ్రా, రోతక్ నుంచి హుడా పోటీ చేస్తున్నారని స్పష్టం అయింది. హర్యానా ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ సెప్టెంబర్ 12. హర్యానా అసెంబ్లీకి మొత్తం 90 నియోజకవర్గాలకుగాను ఎన్నికలు జరుగనున్నాయి.

# తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం

**– ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు**

**– సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**హైదరాబాద్** ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా ఆడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పడమర విప్పరులో

# కోతులు దాడులు

**– వణికి పోతున్న ప్రజలు**



**తాడేపల్లిగూడెం** కోతులు బెడదతో ప్రజలు వణికిపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు గుంపులు గుంపులుగా సంచరిస్తూన్నాయి.గ్రామాల్లో తిష్ట వేసిహడలెత్తిస్తున్నాయి. పిల్లలు, పెద్దలు, వృద్ధులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇళ్లల్లో ఉన్న ఆహారపదార్థాలు ఎత్తుకు పోవడంతో పాటు, వాటిని అడ్డుకూనేందుకు వచ్చిన గృహిణిలపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడే ఈ రకంగా 50 మంది పై దాడి చేసి గాయాలు పాలు చేసిన ఘటనలు కనిపిస్తున్నాయి. గాయాలు పాలైన వారు తాడేపల్లిగూడెంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్స



పొంది వెళ్తున్నారు. అధికారికంగా ఏరియా ఆసుపత్రిలోని రికార్డులో కూడా చూపించారు. గతంలో పండు కోతులు పొలాల్లోను, ఇతర పంట పొలాలను పాడుచేస్తూ ఉండేవి. ఇప్పుడు పంట పొలాలు కనిపించడం లేదు చేపల చెరువులు ఎక్కువగా వెలిశాయి. దీంతో కోతులు ఇక గ్రామాలలో పడ్డాయి. గ్రామంలో ఉన్న చెట్లపై ఇల్లు పై తిరుగుతూ వండిన ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తూ,అడ్డు వచ్చిన వారిపై దాడికి దిగుతున్నా యి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతులు పట్టించే కార్యక్రమాన్ని చేపట్టాలని పడమరవిప్పరు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు

# వరద బాధితులు ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సర్వం సిద్ధంగా ఉంది

**– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెం. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు 9వ తేదీ నుంచి మూడు రోజులపాటు విజయవాడ వరద బాధితుల ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. తాడేపల్లిగూడెం తో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ఆహార పొట్లాలతోపాటు నిత్యవసర సరుకులు అందించేందుకు జనసేన నాయకులతో పాటు తెలుగుదేశం బిజెపి నేతలు చేస్తున్న సాయంమరువలేమన్నారు. విజయవాడలోని సింగ్ నగర్, ప్రకాష్ నగర్,పాయకాపురం, రాజీవ్ కాలనీ బుడమేరు మునక ప్రాంతాల్లో ఆయన ట్రాక్టర్ పై పర్యటించారు. అనంతరం వరద బాధితులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 25 కేజీల బియ్యం ఉల్లిపాయలు బంగాళాదుంపలు నిత్యవసర సరుకులు స్వయంగా ఇంటింటికి తిరిగి వారికి అందజేశారు.

# విభూతిధారణ పునఃప్రారంభం



**శ్రీశైలం** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలోకి ప్రవేశించే భక్తులకు విభూతిధారణ చేయించే సంప్రదాయాన్ని దేవస్థానం సోమవారం పునఃప్రారంభించింది.దర్శనం క్యూకాంప్లెక్సు దగ్గర ఈ విభూతిధారణను దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు సోమవారం రోజు ఉదయం పునః ప్రారంభించారు. గతంలో అమలులో ఉన్న ఈ కార్యక్రమం కోవిడ్ సమయములో నిలుపుదల చేయడం జరిగింది. కాగా ఆలయ సంస్కృతీ సంప్రదాయాలపై భక్తులందరికీ మరింత అవగాహన కల్పించాలనేసంకల్పముతో ఈ విభూతిధారణ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టడం జరిగింది. భక్తులకు విభూతిధారణ చెయించేందుకు శివసేవకుల సహకారాన్ని తీసుకోవడం జరుగుతోంది.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ నుదుట బొట్టు పెట్టుకోవడం అనేది మన సనాతన సంప్రదాయమన్నారు. ఎంతో విశిష్టమైన మన ఆర్ష సంస్కృతికి ఇది ప్రతీకగా నిలుస్తుందన్నారు.అందుకే ఆలయప్రవేశం చేసేవారందరూ తప్పనిసరిగా నుదుట బొట్టును ధరించేందుకు వీలుగా ఈ విభూతిధారణ తిరిగి ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కాగా మన శాస్త్రాలలో విభూతి మహిమ ఎంతో విశేషంగా చెప్పబడింది. విభూతి పవిత్రత ను కలిగిస్తుందని, అరిష్టాలన్నింటిని తొలగించి సకల శుభాలను కలిగిస్తుందని చెప్పబడుతోంది. అంతేకా విభూతిధారణ వలన సమస్త సంపదలు చేకూరుతాయని కూడా పేర్కొనబడింది. విభూతి పునఃప్రారంభకార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం.హరిదాసు,ఐ.ఎన్.వి. మోహన్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు టి. హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే తరానికి స్ఫూర్తి కాళోజి ..

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** కాళోజీ నారాయణరావు రచనలు ప్రస్తుత తరానికి భవిష్యత్తు తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కాళోజి జయంతి వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు. రచనల ద్వారా ప్రజా చైతన్యంలో కీలకపాత్ర పోషించిన కాళోజీ చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయని, అన్యాయంపై పోరాడేలా చేస్తాయని తెలిపారు. అక్షరం ద్వారా లక్షల మందిని కదిలింప చేయవచ్చనే ఆయన ఆలోచనను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బై బై గణేష్ మహారాజ్



**శ్రీకాళహస్తి** గణనాథుడి పండుగతో ఊరువాడ సందడిగా మారింది. మండపాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. శ్రీకాళహస్తి పట్టణం లో 500 విధుల్లో విగ్రహాలు ఆయా కాలనీలో కొలువుదీరాయి. శని ఆదివారాల్లో వీధులలో వివిధ రూపాలలో నెలకొల్పిన గణనాథులను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. రామచంద్ర కూల్ డ్రింక్ షాపు ఆవరణంలో ,ధర్మ పరిరక్షణ గణపతి,ఓటేరు కాల్వ వద్ద వరహా గణపతి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిదంగా పలు విగ్రహాల దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన సోమవారం వీధి వీధిన వెలసిన గణనాథులను శోభాయమానంగా యాత్ర మొదలుపెట్టారు. ఇందులో యువత చాలా గొప్పగా పాల్గొని బాణ సంచాల తోటి గ్రామ ప్రజలకు సంతోషాన్ని కలిగించారు. ఎంతో ఉత్సాహంగా వయస్సులతో తేడా లేకుండా ప్రేమతో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహాన్ని కనపరిచారు. సమీప కాలువలో నిమజ్జనం చేయాలని పోలీసులు తెలిపారు. పోలీస్ శాఖ వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించారు.

# కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో పెను ప్రమాదం

**కాన్పూర్** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. కాన్పూర్‌లోని అన్వర్‌గంజ్–కాస్‌గంజ్ రైలు మార్గంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాళింది ఎక్స్‌ప్రెస్ యూపీలోని ప్రయాగ్‌రాజ్ నుంచి కాన్పూర్ సెంట్రల్ మీదుగా హర్యానాలోని భివానీకి వెళ్తున్నది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి శివరాజ్‌పూర్ ప్రాంతాంలో రైలు పట్టాలపై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే ఎమర్జెన్సీ బ్రేకులు వేసి ట్రెయిన్‌ను ఆపేశాడు. అప్పటికే రైలు సిలిండర్‌ను ఢీకొట్టడంతో అది పట్టాలకు సుమారు 50 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు.

సమాచారం అందుకున్న ఆర్పీఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది. విచారణ అనంతరం ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఓపీ మీనా బృందం సిలిండర్‌ను స్వాధీనం చేసుకుంది. అలాగే సంఘటనా స్థలంలో ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టను కూడా గుర్తించారు. రైలును పట్టాలు తప్పించేందుకు గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే వీటిని ట్రాక్‌పై పెట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు. కాగా, రైలును కొద్దిసేపు నిలిపివేసిన అధికారులు.. ఆ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ముందుకు వెళ్లేందుకు అనుమతించారు.

# నేవీ ఆఫీసర్ అరెస్ట్

**హైదరాబాద్ :** పెళ్లి పేరిట ఓ యవతిని వేధించినందుకు ఇండియన్ నేవీ ఆఫీసర్ పోలీసులు అరెస్టైన వ్యక్తిని హైదరాబాద్‌లోని జనగాంపల్లికి చెందిన రమావత్ సునీల్ నాయక్ (26)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌కు చెందిన రమావత్ సునీల్ నాయక్ (26) కొచ్చిలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌లో భారత నావికా దళానికి చెందిన లెఫ్టినెంట్ హోదిలో సేవలు అందిస్తున్నారు. అయితే రమావత్ గత కొన్ని నెలలుగా సోషల్ మీడియా వేదికగా బాధత యువతితో స్నేహం చేస్తున్నారు. పంజాబ్‌కు చెందిన బాధితురాలు సిమ్లాలో ఉద్యోగం చేస్తుంది. అయితే రమావత్ సూచనల మేరకు ఆమె కొచ్చి వచ్చింది. అక్కడ ఓ అద్దె ఇంట్లో ఇద్దరూ కొంతకాలం కలిసి ఉన్నారు. ఇంతలో అక్కడి మీపంలోని కడవంతరలోని ఓ హోటల్‌లో ఉద్యోగం సంపాదించుకుంది. అనంతరం రమావత్ బాధిత యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆ తర్వాత కొంత కాలానికి పెళ్లి చేసుకోమని యువతి పట్టుబట్టేసరికి ఆమెపై సునీల్ నాయక్ భౌతిక దాడికి దిగాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 69 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రమావత్‌ను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా, అతడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# ఎల్జీ ఫ్రీ సర్వీస్ ఆఫర్

**హైదరాబాద్ :** భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీగా వరదలు ముంచెత్తడంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వారిని ఆదుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇటు రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపార వేత్తలతోపాటు పలువురు ప్రముఖులు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఇటు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి మనీని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ.. ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది.

వరద బాధితులకు ఉచిత సేవలు అందిస్తామంటూ ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఎన్టీఆర్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద భారీగా ముంచెత్తడంతో ఇళ్లలోని టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల్జీ ఎలక్ట్రానిక్ సంస్థ ముందుకువచ్చింది.

వరద నీటిలో తడిచిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ అందిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తామంటూ వెల్లడించింది. వరద బాధితులు తమ ఎల్జీ వస్తువులు పాడైతే తమను సంప్రదించాల్సిందిగా సదరు సంస్థ కోరింది. దీంతో వరద బాధితులకు కొంత ఊరట లభించనున్నది.

# రిలేషన్‌షిప్‌లో చేదు అనుభవాలు


## – నటి తమన్నా స్వానుభవం

రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకూ రెండుసార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయిందని తమన్నా తెలిపారు. రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. బాహుబలి' కోసం నేను రాజమౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు–మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకున్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకు వచ్చేందుకు కష్టపడతారని కొనియాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు. ఆమె కీలక పాత్రలో నటిస్తున్న 'ఓదెల 2' చిత్రీకరణ దశలో ఉంది. తమన్నా కొంతకాలంగా విజయ్ వర్మతో రిలేషన్‌లో షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. 'లస్ట్ స్టోరీస్' సమయంలో తమ మధ్య రిలేషన్ మొదలైందని ఇప్పటికే ఈ జంట పలు సందర్భాల్లో తెలియజేసింది.



# రజనీకాంత్‌పై విఘ్నేష్ లైవ్ పాడ్‌కాస్ట్

## – గిన్నిస్ రికార్డులో 50 గంటల నిర్విరామ ప్రదర్శన



సినీ పరిశ్రమలో రజనీకాంత్‌కు ఉన్న ఫాలోయింగ్ తెలిసిందే. తన నటన, స్టైల్‌తో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా ఈ సూపర్ స్టార్‌పై ఉన్న అభిమానాన్ని ఓ నటుడు వినూత్నరీతిలో చాటి గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. అతడి అభిమానానికి ఫిదా అయిన రజనీకాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక మెసేజ్ పంపారు. నటుడు విఘ్నేశ్ చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు, నటులు, రజనీ వీరాభిమానులతో లైవ్ పాడ్‌కాస్ట్ నిర్వహించారు. నిర్విరామంగా 50 గంటల పాటు తలైవాకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. సెప్టెంబర్ 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8 సాయంత్రం 8 గంటల వరకు సాగింది. 50 గంటల లైవ్ చేసినందుకు విఘ్నేశ్‌ను అభినందిస్తూ దర్శకుడు శశికుమార్ గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రజనీకాంత్.. విఘ్నేశ్‌కు ప్రత్యేకంగా వాయిస్ నోట్ పంపారు. 'విఘ్నేశ్ మిమ్మల్ని ఎలా ప్రశంసించాలో నాకు అర్థం కావట్లేదు. మీ అభిమానానికి మాటలు రావడం లేదు. 50 గంటలు ఇంటర్వ్యూ చేశారంటే చిన్న విషయం కాదు. హ్యాట్సాఫ్ టు యూ. మీ అభిమానానికి ప్రతిఫలంగా నేనేం ఇవ్వాలో తెలియట్లేదు. ఎప్పటికీ మీరు నా హృదయంలో ఉంటారు. లవ్ యూ' అంటూ రజనీ ఆనందం వ్యక్తంచేశారు. సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తలైవా వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. టి.జి.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్'లో నటించారు. తెలుగులో 'వేటగాడు' పేరుతో ఇది అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ'లో చేస్తున్నారు. ఇందులో దేవా పాత్రలో కనిపించ నున్నారు. నాగార్జున.. సైమన్‌గా, కలీషాగా ఉపేంద్ర నటిస్తున్నారు. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు.



# ఉరుకు పటేల..

## సాదాసీదా లవ్ స్టోరీ




'ఉలవచారు బిర్యానీ'తో కథానాయకుడిగా పరిచయమయ్యారు తేజస్ కంచర్ల. తదుపరి 'హుషారు' చిత్రంతో విజయం అందుకున్నారు. పాయల్ రాజ్‌పుత్‌లో 'ఆర్‌డిఎక్స్ లవ్' చిత్రం చేశారు. అది అంతగా ఆకట్టు కోలేదు. తాజాగా ఆయన 'ఉరుకు పటేల' అంటూ వినాయక చవితి సందర్భంగా థియేటర్స్‌లోకి వచ్చారు. 'గెట్ ఉరికిరైడ్' అన్నది సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను నిర్మించారు. ఈ చిత్రంలో ఎలా ఉందో చూద్దాం. గ్రామ సర్పంచ్ రామరాజు (గోపరాజు రమణ) కుమారుడు పటేల (తేజస్ కంచర్ల). తన తండ్రిని ఎవరైనా చిన్న మాట అన్నా సహించదు. ఏడో తరగతితో చదువు ఆపేసిన పటేలాకు ఊర్లోనే కాదు, పక్క ఊరి వాళ్లు కూడా అమ్మాయిని ఇవ్వరు. తనకు మాత్రం బాగా చదువుకున్న అమ్మాయిని పెళ్లాడాలని కోరిక. ఓ స్నేహితుడి పెళ్లిలో డాక్టర్ అక్షర (ఖుష్బూ చౌదరి) పరిచయమవుతుంది. పరిచయం స్నేహంగా మారాక, ఓ ప్రమాదం నుంచి ఆమెను కాపాడతాడు పటేల.. అప్పటి నుంచి అతని ప్రేమలో పడుతుంది అక్షర. అసలు చదువులేని అబ్బాయిని డాక్టర్ వృత్తిలో ఉన్న ఆమె ప్రేమలో పడటానికి, పెళ్లి చేసుకుంటాను అనడానికి కారణమేంటి? అక్షర పుట్టినరోజున విష్ చేయడానికి వెళ్లిన పటేలాకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. అక్షర కుటుంబాన్ని చూసి పటేల భయపడటానికి కారణమేంటి అన్నది మిగతా కథ. తెలంగాణలోని ఓ పల్లెలో సాగే సింపుల్ లవ్, థ్రిల్లర్ ఇది. సర్పంచ్ అయిన తండ్రి వెనుక తిరుగుతూ సరదాగా లైఫ్ సాగించే ఓ కుర్రాడి కథ. ప్రేమించి, పెళ్లి చేసుకుంటానన్న ఓ యువతి అతన్ని ఎందుకు చంపాలనుకుంటుంది అన్నది ట్విస్ట్. పథమార్థం అంతా స్నేహితులు, లవ్, కామెడీతో ఫస్టాప్ సరదాగా సాగిపోతుంది. ఇంటర్వెల్ దగ్గర అసలు కథేంటి అన్నది రివీల్ అవుతుంది. నరబలి, వేరొక వ్యక్తి రక్తంతో తడిపితే అనారోగ్యంతో ఉన్న మనిషి లేచి నిలబడతారు అన్న మూఢనమ్మకాలు, వాటి ప్రభావం మనిషిపై ఎలా ఉంటుందనేది చెప్పారు. ఫస్టాఫ్ ఫన్‌గా సాగినా చాలా సినిమాల్లో చూసిన భావనే కలుగుతుంది. ఇదే కథను కామెడీ థ్రిల్లర్‌లా కాకుండా పూర్తిగా థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కించి ఉంటే ఇంపాక్ట్ బావుండేది. అయితే దర్శకుడు వివేక్ థ్రిల్లింగ్ అంశాలతోపాటు చక్కని ప్రేమ కథ, కామెడీని కూడా అందించాలనుకునే ప్రయత్నం చేశారు. సెకెండాఫ్ ట్విస్ట్ బావుంది. కాకపోతే ఆసుపత్రి సన్నివేశం లెంగ్త్ ఎక్కువ లేకుండా చూసుకుంటే బావుండేది. ఇంటర్వెల్ ముందు ట్విస్ట్, ÷–లకైమాక్స్ ముందు మరొక ట్విస్ట్... ఆ రెండింటి ఆధారంగా దర్శకుడు కథ నడిపించారు. ట్విస్ట్‌లు బాగానే ఉన్న వాటికి మధ్యలో ఉన్న సన్నివేశాలు రక్తికట్టించలేదు. ఇక ఆర్టిస్ట్‌ల విషయానికొస్తే.. పటేలగా తేజస్ కంచర్ల పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యారు. సినిమా సినిమాకు ÷న్ అవుతూ ఈ చిత్రంలో చక్కని నటన కనబర్చారు. తనలో ఈజ్, ఎనర్జీ తెరపై అలరించింది. డాన్స్‌లతో కూడా అలరించాడు. కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఖుష్బూ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకుంది. గోపరాజు రమణ క్యారెక్టర్ ఓకే అనిపించింది. ఆనంద చక్రపాణి ఈ మధ్యన చేసిని పాత్రల్లో లుక్ పరంగా కొత్తగా ఉన్న పాత్ర చేశారు. సుదర్శన్ అక్కడక్కడా నవ్వించాడు. 'చమ్మక్' చంద్ర కామెడీ తేలిపోయింది. కొంత గ్యాప్ తర్వాత ప్రవీణ్ లక్కరాజు చక్కని బాణీలు అందించారు. ఆర్ఆర్ కూడా బావుంది. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ రిచ్‌గా ఉంది. ఎడిటింగ్ ఓకే, నిర్మాతలు ఎక్కడా తగ్గకుండా క్వాలిటీగా సినిమా తీశారు. ఇందులో ప్రేమకథ, తండ్రీ కొడుకుల మధ్య ప్రేమ, భావోద్వేగాలు, ట్విస్ట్స్, కామెడీ.. అన్నీ ఈ చిత్రంలో ఉన్నాయి. దర్శకుడు నటీనటుల ఎంపిక బావుంది. కానీ కొన్ని సన్నివేశాల రాత, తీత విషయంలో అనుభవలేమి కనిపించింది. సినిమాలో రెండు ట్విస్ట్‌లకు మధ్య బోర్ ఫీల్ అవుతున్న సమయంలో తన నటనతో తేజస్ కంచర్ల నిలబెట్టే ప్రయత్నం చేశారు.

# యాక్షన్ డ్రామాగా దేవర మూవీ

## – సందీప్ వంగాతో ఎన్టీఆర్ తదుపరి చిత్రంపై ర్యూమర్స్




ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లోని పాట విడుదలైన దగ్గర నుంచి రోజూ హీరో ఎన్టీఆర్ పేరు టాప్‌లో కొనసాగుతోంది. తాజాగా 'దేవర' ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ పంచుకోవడం, ఎన్టీఆర్ ప్రమోషన్స్ కోసం ముంబయి వెళ్లడం, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాను కలవడం.. ఇలాంటి విశేషాలతో నేడు యంగ్ టైగర్ పేరు మీద పోస్ట్‌లు తెగ షేర్ అవుతున్నాయి. ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న చిత్రం 'దేవర'. సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ ముంబయి వెళ్లారు. అక్కడ అభిమానులతో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ రేపు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సెప్టెంబర్ 10 సాయంత్రం 5.04 గంటలకు దీన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. అందులో ఎన్టీఆర్ పవర్‌ఫుల్‌లో కనిపిస్తున్నారు. కత్తి పట్టుకొని సముద్రంలో నడుస్తున్నట్లు చూపించారు. మూవీ యూనిట్ కొత్త పోస్టర్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ముంబయి వెళ్లిన ఎన్టీఆర్ అక్కడ స్టార్ దర్శకుడు సందీప్ వంగాను కలిశారు. ఈఫొటో బయటకు వచ్చిన దగ్గర నుంచి రకరకాల చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సందీప్ వంగా 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. దీని తర్వాత ఎన్టీఆర్‌తో సినిమా తీసే అవకాశం ఉందని కొందరు చర్చించుకుంటున్నారు. మరికొందరు మాత్రం 'దేవర ప్రమోషన్ భాగంగా సందీప్ వంగా ఈ టీమ్‌ను ఇంటర్వ్యూ చేస్తారని అనుకుంటున్నారు.

ఎన్టీఆర్– సందీప్‌ల ఫొటో మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. 'దేవర' టీమ్ ఇటీవల మూడో పాటను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. 'కొరమీనా నిన్ను కోసుకుంటా ఇయ్యాల... పొయిమీన మరిగిందె మస్సాలా...' అంటూ మొదలయ్యే ఈ పాటని రామజోగయ్య శాస్త్రి రచించగా, అనిరుధ్ రవిచందర్ స్వరపరిచారు. ఈ పాటలో ఎన్టీఆర్ డ్యాన్స్, జాన్వీ కపూర్ అందం, ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని టాప్‌లో కొనసాగుతోంది. సెప్టెంబర్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. కొన్ని గంటల్లోనే 8లక్షలకు పైగా టికెట్స్ అమ్ముడయ్యాయి. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందు ఈ స్థాయిలో సేల్ అయ్యాయంటే ఇది రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అనుకుంటున్నారు. ట్రైలర్ రిలీజ్ కంటే ముందే వన్‌మిలియన్ మార్క్ చేరుకుంటుందని అభిమానులు భావిస్తున్నారు. 'దేవర' విషయానికొస్తే.. 'జనతా గ్యారేజ్' తర్వాత హీరో ఎన్టీఆర్– డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కభ్జారాయుళ్ళకు వెన్నులో వణుకు పుట్టిస్తున్న హైడ్రా

- కూల్చివేతలు సరే మరి కభ్జాలపై చర్యలేవి
- హద్దులు చెరిపేసి కభ్జాలను సహకరించిన అధికారులపై చర్య లెప్పుడు
- అవినీతి అధికారుల ఆస్తులపై విచారణ జరపాలి.
- ముంపు కాలనీల దుస్థితిని అనుకూలంగా మార్చుకుని ఓట్ల రాజకీయం చేయడం దురదృష్టకరం
- రియల్టర్లకు దడ పుట్టిస్తున్న హైడ్రా
- హైడ్రా వ్యవస్థకు రాజకీయాలకతీతంగా స్వయం ప్రతిపత్తి కల్పించాలి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరు వింటేనే కభ్జారాయుల్ల వెన్నులో వణుకు పుట్టి గుండెల్లో రైళ్ళు పరుగెడుచున్నాయి. అధికారాన్ని దుర్వినియోగంతో అడ్డదారుల్లో అందినంత దండుకుని కోట్లకు పడగలెత్తిన బడానాయకుల బండారం హైడ్రా దాడులతో బహిర్గతమవుతుంది. గత ప్రభుత్వాల అండదండలతో కబ్జాల రూపంలో చెరువులు కుంటలను కనుమరుగు చేసి కాలనీలుగా మార్చారు.దీంతో చినుకు పడితే చాలు నీరు ఎటు వెళ్లలేక కాలనీలన్ని ముంపుకు గురవుచున్నాయి. వర్షాకాలంలో ముంపు ప్రాంతాల దుస్థితిని సైతం గత పాలకులు తమకు అనుకూలంగా మార్చుకొని ఓట్ల రాజకీయాలు చేయడం గమనార్హం.అప్పుడే ఈ కబ్జాల భాగోతాన్ని నియంత్రించి చెరువులు కుంటల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లను కాపాడి ఉంటే ఈ రోజు ఈ భయానక పరిస్థితులు దాపురించేవి కావు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయమైన హైడ్రా వ్యవస్థ ఏర్పాటుతో కబ్జాల భాగోతం బహిర్గంమవుతుండడం చర్చనీయాంశంగా మారింది. అయితే హైడ్రా చే కూల్చివేయబడుచున్న కబ్జా భూములపై తదుపరి చర్యలేమి తీసుకుంటున్నారో, అలాగే ప్రతి చెరువుకు కుంటకు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల రికార్డులను చెరిపేసి చెరువులు, కుంటల్లో నిర్మాణాలకు అముమతులిచ్చిన అధికారుల మాటేంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుచున్నాయి. అవినీతితో అక్రమ సంపాదనకు అలవాటు పడి ఆఘమేఘాలపై అక్రమ కబ్జాలను చట్టపరం చేస్తు అనుమతులిచ్చి నేటి ఈ దుస్థితికి కారమైన అధికారుల పట్ల హైడ్రా ఎలాంటి చర్యలు తీసుకోనుందనేది ప్రశ్నార్థకంగా మారింది. హైడ్రా ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు కూల్చివేసిన అక్రమ కట్టడాలపై వాటికి అనుమతులిచ్చిన అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టబద్దమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే అక్రమాలకు పాల్పడిన అధికారుల అక్రమ ఆస్తులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు పెరుగుచున్నాయి. ఇదిలా ఉండగా హైడ్రా పై ఉన్న భయంతో తమ అక్రమ అస్తులు, కట్టడాలను తమకు తమే కూల్చుకోవడంతో గతంలో అక్రమ కభ్జాలు ఏ మేరకు జరిగాయో అర్థమరుతుంది. హైడ్రా చర్యలతో బహిర్గతమవుచున్న కబ్జాలతో కుచించుకుపోయిన ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లు, నామరూపాలు లేకుండా పోయిన చెరువులు, కుంటల పరిరక్షణ నేపద్యంలో ఏర్పాటైన హైడ్రా వ్యవస్థను రాజకీయాలకతీతంగా స్వయం ప్రతిపత్తి కల్పించి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఏంతైనా ఉంది.

### రియల్టర్ల వెన్నులో వనుకు

హైడ్రా చర్యలపై రియల్టర్ల వెన్నులో వణుకు ప్రారంభమైంది. చెరువులు కుంటల పరిరక్షణలో భాగంగా కభ్జాలతో కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చేస్తుండడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం పై పెను ప్రభావం చూపుతుంది. దీంతో స్థలాలు - ఇళ్ల కొనుగోళ్లు, అమ్మకాలు గణనీయంగా తగ్గిపోవడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య పడిపోయాయి. దీంతో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆధాయం కూడా గణనీయంగా పడిపోయింది. గత జూలైతో పోల్చుకుంటే ఆగస్టులో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో ఆదాయం భారీగా తగ్గింది. ఏదిఏమైనా హైడ్రా దూకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మింగుడు పడడం లేదు.

### నిర్మాణ దశలో ఉంటే కూల్చుడే

హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడుతున్న హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కీలక నిర్ణయం తీసుకుంది. చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను హైడ్రా గంటల వ్యవధిలోనే కూల్చివేస్తున్న నేపథ్యంలో అక్రమ కట్టడాల కూల్చివేతపై హైడ్రా స్పష్టత నిచ్చింది.ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో వచ్చే కొత్త నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తామని, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైన నివాసం ఉన్నట్లైతే ఆలాంటి ఇళ్లను కూల్చబోమని స్పష్టం చేశారు. అదే విధంగా స్థలాలు ఇండ్లు కొనే ముందు వాటికి సంబందించిన రికార్డులను వివరంగా చూసుకోవాలని, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న స్థలాలు, ఇళ్లను మాత్రం కొనవద్దని ప్రజలకు సూచిస్తు నగరంలో అక్రమ నిర్మాణల కూల్చివేతలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

# కైసర్‌నగర్‌లోని 342 ప్రభుత్వ స్థలాల్లో దర్జాగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

- సర్వే నెం. 342లో సుమారు 50 వరకు అక్రమ ఇళ్ల నిర్మాణాలు
- పట్టించుకోని కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ, ఆర్ఐలు

**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధి, కైసర్‌నగర్‌లోని సర్వేనెంబర్ 342లోని ప్రభుత్వ స్థలాల్లో కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గత కొంత కాలంగా సుమారు 50 నుండి 70 వరకు అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు గ్రేటర్ పరిధిలో చెరువులు, కుంటల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతుంటే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన కుత్బుల్లాపూర్ మండల ఎంఆర్ఓ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు ఎందుకు మౌనం వహిస్తున్నారని, కేవలం కబ్జాదారుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు చేరుతుండటం వల్లనే సర్వేనెంబర్ 342లో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కైసర్‌నగర్‌లో గత కొంత కాలంగా కొందరు కబ్జాదారులు తప్పుడు సర్వేనెంబర్లతో ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తున్నారని, ప్రజల అవసరాలకు







ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం కొందరు స్థానికులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదేవిధంగా మల్కాజ్‌గిరి ఆర్‌డీఓలకు ఫిర్యాదు లేఖలు అందజేశారు.

దీంతో ఆర్‌డీవో శ్యామ్‌ప్రకాష్ స్పందిస్తూ ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ మేరకు సర్వేనెంబర్ 342లోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్‌ను ఆర్‌డీఓ శ్యామ్‌ప్రకాష్ ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు, చెరువులు సహా ఇతర ప్రభుత్వ ఆస్తులు ఆక్రమిస్తే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు పెద్ద ఎత్తున కోరుతున్నారు.

# మామూలు ఇవ్వాలంటూ మహిళపై దాడి

- ఎంజీఎం లో యూనియన్ లీడర్ రాజమ్మ గుండాయిజం
- నెల నెల మామూళ్లు ఇవ్వకుంటే దాడులు చేస్తారా
- సుమలత అనే మహిళను చేతులు కట్టేసి తీవ్ర దాడి
- రాజమ్మను ఉద్యోగం నుండి తొలగించాలని మహిళ ఉద్యోగుల డిమాండ్



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** డబ్బుల కోసం ఒక మహిళ ఇంకో మహిళపై తీవ్రంగా దాడి చేసిన సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంజీఎం ఆస్పత్రిలో చోటుచేసుకుంది. పేషంట్ కేర్ విభాగంలో పనిచేస్తున్న సుమలత అనే మహిళపై అదే విభాగానికి యూనియన్ లీడర్ వ్యవహరిస్తున్న అలకుంట్ల రాజమ్మ దాడి చేసింది. అందరూ చూస్తుండగానే సుమలత అనే మహిళ ను గొలుసులతో కట్టేసి దాడికి పాల్పడిన రాజమ్మ. ఎంజీఎంలో ఉద్యోగం పెట్టించింది నేనే కాబట్టి నాకు నెల నెల మామూళ్లు ఇవ్వాలంటూ రాజమ్మ దాడి చేస్తున్న క్రమంలో బాధిత మహిళ సెల్ ఫోన్ పగలగొట్టి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన మహిళ వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు పై దాడికి పాల్పడిన రాజమ్మను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని తోటి ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# నకిరేకల్ మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా గజ్జల రామకృష్ణ



**నకిరేకల్(ప్రశ్న న్యూస్)** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ స్టార్ గజ్జల రామకృష్ణ నకిరేకల్ మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా వారిని వారి గృహంలో రీజియన్ చైర్మన్ దేవరశెట్టీ సత్యనారాయణ వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గుండా నరేందర్ కార్యదర్శి వీరవల్లి రఘునాథ్ వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీనివాసులు పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మదేవర రామ్మోహన్ వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు మీలా సత్యనారాయణ శ్రీకాకొల్ల వెంకన్న పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేసినారు.

# పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఏవీ

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ఏడు నెలల నుంచి జీతాల్లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు పారిశుద్ధ్య కార్మికులు. తాజాగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో.. ఆ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. చేసేదేమీ లేక చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం విషాదకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటే సరిపోదు. అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించి, పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి. దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. పోరాడి, కొట్లాడి హక్కులు సాధించుకుందాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588